## 17న రుద్రమ సాహిత్య సభలు

పోచమ్మమైదాన్, మార్చి 15: కాకతీ రుద్రమ సాహిత్య సభలను ఈనెల 17న హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నారు. కాకతీయ రుద్రమదేవి పేర దశాబ్దం క్రితం 15 రుద్రమ గ్రంథాలను ప్రచురించిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన రచయిత్రుల ఐదు గ్రంథాలను ఆవిష్కరించనున్నారు. గ్రంథావిష్కర్తలుగా ప్రముఖ రచయితలు అంపశయ్య నవీన్, బీవీఎన్ స్వామి, తిరునగరి దేవకీదేవి, వీఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాసరావు పాల్గొంటారని రుద్రమ ప్రచురణకర్తలు అనిశెట్టి రజిత, కొమర్రాజు రామలక్ష్మి తెలిపారు. గ్రంథ పరిచయకర్తలుగా మెట్టు రవీందర్, తెన్నేటి విజయచంద్ర, సింగరాజు రమాదేవి, జి.చంద్రకళ. పి.మాలతీలు, సౌహార్ధ సందేశకులుగా నాగిళ్ల రామశాస్త్రి, డి.ధర్మయ్య, పి.చంద్, శ్రీరంగస్వామి, వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, పల్లేరు వీరస్వామి, నిధి, బి.రమాదేవి, బిల్లా మహేందర్ పాల్గొంటారని వివరించారు. సమన్వయకర్తలుగా బండారి సుజాత, బిట్ల అంజనీదేవి, మురాడి శ్యామల, కొలిపాక శోభారాణి, మడూరి అనిత వ్యవహరిస్తారని తెలిపారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

గిర్మాజీపేట, మార్చి 15: నగరంలోని 29వ డివిజన్ రామన్నపేటలో మేయర్ గుండు సుధారాణి శుక్రవారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల వల్ల ఆడపడుచుల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత కలుగుతుందని పేర్కొన్నారు. డివిజన్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA**

O.S. No. 740 OF 2022
O.S. No. 517 OF 2014 (old)

BETWEEN
Sheelam Srikanth ....Plaintiff
And
Sunkari Vani and another .....Defendants

**NOTICE**

To:
**Def.No. 1.** Smt. Sunkari Vani, W/o.Madhu, Age: 44 years, Occu: House wife,
**Def.No. 2.** Sunkari Madhu, S/o. Bucchiramulu, Age: 50 years, Occu: Pvt.Employee, both are R/o. H.No. 1-6-90/1, Kazipet, Hanamkonda City and district.

Whereas the above named Plaintiff had filed the suit for recovery of money against you the above named addressees i.e., Defendant No.1&2, and the same is posted for cross examination of PW-2, as such you are required to appear before the Hon'ble Court in person or through counsel on 02.04.2024 at 10.30 a.m. else the matter will be decided in your absence on merits.

// BY THE ORDER OF COURT//
Sd/- **SEMSANI SUNIL, T.CHANDRASHEKAR**, Advocates,
H.No.6-1-34, 2nd Floor, Chinthala Complex, Lashkar Bazar, Hanamkonda.

## 'దళితబంధు అమలు చేయాలి'

నల్లబెల్లి, మార్చి 15: దళితబంధు పథకాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుడు బట్టు సాంబయ్య శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి రిజిష్టర్ పోస్ట్ ద్వారా లేఖ పంపించారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ దళితబంధు పథకంతో దళిత కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు. రెండో విడుతలో ప్రతి నియోజకవర్గంలో 150 నుంచి 200 వరకు ఎంపికచేయగా డబ్బులు కలెక్టర్ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. దళితబంధు నిధులను విడుదల చేయాలని కోరారు.

**బహిరంగ వేలము ప్రకటన**

**గ్రామపంచాయతి కార్యాలయము-ఐనవోలు**

మం॥ ఐనవోలు, జిల్లా: హనుమకొండ. తేది. 16-03-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! ఐనవోలు యందు ప్రతి బుధవారము నడుపబడు వారసంత అంగడి (పశువులసంత)లో ఈ క్రింద చూపబడిన ప్రకారం రుసుముల 2024-2025 సంవత్సరమునకు అనగా 01-04-2024 నుండి 31-03-2025 వరకు వసూలు చేయు అధికారము గ్రామ పంచాయతీకి కలదు. సీల్డ్ కమ్ బహిరంగ వేలము ద్వారా గ్రామ పంచాయతీ కార్యాలయము ఆవరణలో తేది. 20-03-2024 బుధవారం రోజున ఉదయం గం. 11-00 ని.లకు శ్రీయుత మండల పంచాయతీ అధికారి గారిచే కాని వారిచే అనుమతి పొందిన వారిచే సీల్డ్ కమ్ బహిరంగ వేలం పాట నిర్వహించబడును. వేలము పాటలో పాల్గొనదలచిన వారు తేది. 19-03-2024 రోజు సాయంత్రం 5.00 గం.ల వరకు రూ॥ 4,00,000/- (అక్షరాల నాలుగు లక్షల రూపాయలు డి.డి. తీసి, డి.డితో పాటు తను సంతను దక్కించుకొనుటకు అధికంగా చెల్లించుటకు నిర్ణయించుకున్న మొత్తాన్ని గ్రామ పంచాయతీ నిర్ణీత నమూనాలోని పేపరులో వ్రాసి ఇట్టి పేపర్‌ను డి.డి.కి జత చేసి గ్రామ పంచాయతీ కార్యాలయములో సీల్డ్ టెండర్ బాక్సులో వేయవలెను.

1. అంగడి వేలములో పాల్గొను వారు పాటకు ఒక రోజు ముందుగా 4,00,000/- అక్షరాల నాలుగు లక్షల రూపాయలు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ ఐనవోలు గారి పేరున ఏదేని జాతీయ బ్యాంకులో డి.డి తీసి డి.డితో పాటు గ్రా.పం. నమూనా కవర్‌లో సంతను దక్కించుకొనుటకు చెల్లించదగు అధిక మొత్తాన్ని వ్రాసి సీల్డ్ కవర్‌లో పెట్టి కార్యాలయపు టెండరు బాక్సులో వేయవలెను. నగదును గాని చెక్కులు గాని అంగీకరించబడవు. సీల్డ్ కవర్‌లో వేసే డి.డి. 4,00,000/- (అక్షరాల నాలుగు లక్షల రూపాయలు) కన్న తక్కువ ఉన్నచో అట్టి డి.డి.ని (డి.డి. సొమ్మును) సంబంధికులకు తిరిగి ఇవ్వబడదు. వీరు వేలంలో పాల్గొనుటకు అనర్హులు. వేలంలో ఓడిన వారికి వేలం డి.డిని తిరిగి ఇవ్వబడును.
2. టెండరు షెడ్యూలును నింపి సీల్డు కవరులో ఉంచి వేలము తేది. 19-03-2024 రోజున సాయంత్రం గం. 5.00 లలోపు గ్రామపంచాయితి టెండరు బాక్సులో వేయవలెను. తదుపరి టెండరు షెడ్యూలును తేది: 20-03-2024 బుధవారము ఉదయం గం. 11-00 లకు వేలమునకు హాజరైన వారి సమక్షములో తెరువబడును. వేలము పాట తక్కువ ఉన్నచో పాటను నిలుపుదల చేయబడును. కాంట్రాక్టును అంగీకరించు, నిరాకరించు అధికారము గ్రామ పంచాయతీకి కలదు.

**క్రింద చూపబడిన రేటు ప్రకారము మాత్రమే ఫీజు వసూలు చేయవలసి యుండును.**

**1. ఆవు, ఎద్దు, బర్రె, దున్న మరియు చిన్నవి వీటికి మాత్రమే రూ. 200/- అనగా అమ్మిన వారి నుండి రూ. 100/- మరియు కొన్నవారి నుండి రూ. 100/- ఫీజు వసూలు చేయవలెను. 2. మేక, గొర్రె, పందికి మరియు చిన్నవి వీటికి రూ. 160/- అనగా అమ్మిన వారి నుండి రూ. 80/- మరియు కొన్నవారి నుండి 80/- ఫీజు వసూలు చేయవను. పైరేట్ల ప్రకారము కన్నా ఎక్కువగా ఫీజు వసూలు చేసినట్లు నిరూపించబడినచో కాంట్రాక్టు రద్దు పరచబడును.**

**తైబజారుకు నిర్ణయించిన ధరలు: హోటల్స్ రూ. 50/-, తాళ్ళు అమ్ముకొనుటకు రూ. 50/-, మటన్, చికెన్ షాపు రూ. 100/-, తోపుడు బండ్లు రూ. 30/-, చిరువ్యాపారులు రూ. 20/-**

**నోటు : మత్తుపదార్థాలు అంగడి ఆవరణలో విక్రయించరాదు. ప్లాస్టిక్ వినియోగించరాదు.**


సం/- **ఎస్. వెంకటకిశోర్,** పంచాయితి కార్యదర్శి, గ్రామ పంచాయతీ ఐనవోలు సెల్: 9959745970
సం/- **కె. విక్రమ్ కుమార్** ప్రత్యేక అధికారి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WATER PROOFING**
★మీ బిల్డింగ్‌లోని బాత్‌రూమ్స్ మరియు స్లాబ్, సైడ్ గోడ, రూఫ్, ఓపెన్ టెర్రస్ వర్ష కాలపు లీకేజీలను అత్యాధునిక కెమికల్స్, ఇంజక్షన్ గ్రౌట్ టెక్నాలజీల ద్వారా 100% గ్యారంటీతో చేయబడును. సెల్: 7032375423.
NTW-00

**WANTED HOSPITAL STAFF**
★GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు Lab-టెక్నిషియన్స్ అనుభవం గల వారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM.
NTW-0362

**ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్**



★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ, మాకు డెవలప్‌మెంట్ ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి. సంప్ర: 9394326111, 7981174745.
NTW-323025

**CHANGE OF NAME**
★I, **PRASHANTH BODDU** (Old Name), R/o. H.No. 2-10-648, Teacher's Colony, Phase-1, Waddepally, Hanamkonda Dist., T.S., have changed my name as **BODDU PRASHANT KUMAR** (New name).
NTW-00

**HMDA & RERA PLOTS**
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సీపీని కోరిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ చీఫ్ విప్ దాస్యం**



సీపీకి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హనుమకొండ, మార్చి 15 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝాను కోరారు. శుక్రవారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి సీపీకి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నియోజకవర్గ శాసన సభ్యుల అధికార నివాసం(క్యాంప్ ఆఫీస్) వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని కాంగ్రెస్ శ్రేణులు ధ్వంసం చేశాయని, ఇటీవల వడ్డేపల్లి ముదిరాజ్ వాడలో మరో శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, బీఆర్ఎస్ శ్రేణులపై కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైనార్టీ కమిషన్ మెంబర్ దర్శన్‌సింగ్, కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, లలితాయాదవ్, కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, బీ అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, రంజిత్‌రావు, విజయలక్ష్మి, లోహిత, నాయకులు సురేంద ర్, రాజు, కుమార్‌యాదవ్, పరశురాములు, శ్రీధర్, ప్రశాంత్, రాకేశ్ పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్

ఖిలావరంగల్, మార్చి 15: గంజాయి తరలిస్తున్న ఇద్దరిని మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ పీ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రం వైశాలీ జిల్లా మల్లిక్‌పూర్‌కు చెందిన మున్నాకుమార్ (25), మిథున్‌కుమార్(19) స్నేహితులు. ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఇద్దరు కోణార్క్ రైలులో భువనేశ్వర్‌కు వెళ్లారు. గుర్తుతెలియని వ్యక్తి వద్ద కిలోకు రూ.5వేల చొప్పున 63కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. అదే రైలులో నాగపూర్‌లో విక్రయించేందుకు వెళ్తుండగా గురువారం పోలీసులు తనిఖీలు చేస్తుండగా, వరంగల్ రైల్వేస్టేషన్‌లో దిగి గంజాయి బ్యాగ్‌లతో శివనగర్ వైపు వెళ్లారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు వీరిపై అనుమానంతో బ్యాగ్‌లు తనిఖీ చేయగా గంజాయి లభించింది. దీంతో స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.15లక్షల పైగా ఉంటుందని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

**నయీంనగర్‌లో..**

నయీంనగర్ : కేయూసీ పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ దేవేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. పోలీసులు రెడ్డిపురం క్రాస్‌రోడ్డు వద్ద బైక్‌ను ఆపి కేతిరి డేవిడ్, పోనకంటి రుత్విక్ వివరాలు అడుగగా, పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి వారి లగేజీని చెక్ చేశారు. అందులో 17కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. విచారణలో బస్వరాజ్‌పల్లికి చెందిన పెండ్యాల సుమన్ వద్ద నుంచి తక్కువ ధరకు తీసుకువచ్చినట్లు తెలిపారు. గంజాయితో పాటు రెండు మొబైల్స్, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ సంజీవ్, ఎస్సైలు సురేశ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని చితకబాదిన టీచర్

కరీమాబాద్, మార్చి 15: అండర్ రైల్వేగేట్ ప్రాంతం ఎస్ఆర్ఆర్ తోటలోని వాణి విద్యానికేతన్ పాఠశాలలో ఓ విద్యార్థినిని ఉపాధ్యాయుడు విచక్షణారహితంగా కొట్టాడని తల్లిదండ్రులు శుక్రవారం మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. బాలిక ఒంటినిండా గాయాలు చూసిన తల్లిదండ్రులు అడగ్గా పాఠశాలలో పీఈటీ కొట్టాడని, ఇంట్లో చెబితే మళ్లీ కొడతానన్నట్లు తెలిపింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థినిని వైద్యపరీక్షల కోసం దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కేక్ కట్ చేస్తున్న వైద్యులు తిరుపతిరెడ్డి, పోలా నటరాజ్


## 'సంరక్ష'లో ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్ డే

కాశీబుగ్గ, మార్చి 15: నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శుక్రవారం ల్యాబ్ టెక్నీషియన్ డే నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కాసర్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో ల్యాబ్ టెక్నీషియన్ల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. వైద్యులు పోలా నటరాజ్, బందెల మోహన్‌రావు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా

హనుమకొండ, మార్చి 15 : అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయో మెట్రిక్ విధానం అమలు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. కేంద్రాలకు ఒక్క పూటతో పాటు మే నెల అంతా టీచర్స్, హెల్పర్స్‌కు సెలవులు ఇవ్వాలన్నారు. 24 రోజుల సమ్మె హామీలను వెంటనే అమలు చేయాలని, శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్, నాయకులు శోభారాణి, రమాదేవి, జమున, రమాదేవి పాల్గొన్నారు.

## మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మధు



నర్సంపేట రూరల్, మార్చి 15: ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నర్సంపేట మండలం కమ్మపల్లికి చెందిన డాక్టర్ పెండ్యాల మధు ముదిరాజ్ నియామకమయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శుక్రవారం మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులి దేవేందర్ ముదిరాజ్, బొట్లపల్లి సంజీవన్‌కుమార్ ముదిరాజ్ అందించారు. మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, డివిజన్ కన్వీనర్ పెండ్యాల యాదగిరి, సభ్యులు పిట్టల కుమారస్వామి, నగేశ్, అశోక్ ఉన్నారు.

## ఎంపీ అభ్యర్థి కావ్యకు పుష్పగుచ్ఛం అందజేత

ధర్మసాగర్, మార్చి 15 : వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్యను శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కూడా కలిశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మునిగెల రాజు, మాజీ సర్పంచ్‌లు శరత్, రమేశ్, చాడ నర్సింహారెడ్డి ఉన్నారు.

## సీఆర్పీఎఫ్ పోలీసుల కవాతు

గిర్మాజీపేట, మార్చి 15: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం సీఐ శివకుమార్ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుంచి కాశీబుగ్గ జంక్షన్ వరకు సీఆర్పీఎఫ్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర విశ్వేశ్వరన్

## పేషెంట్‌ని కాపాడిన యశోద వైద్యులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 15 : విషం తీసుకుని ప్రాణాప్రాయస్థితిలో ఉన్న రోగిని కాపాడినట్లు యశోద డాక్టర్ విశ్వేశ్వరన్ తెలిపారు. పేషెంట్ అంజిరెడ్డి సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో అడ్మిట్ చేయగా, డాక్టర్ విశ్వేశ్వరన్ బ్రోంకోస్కోపీతో పాటు బెలూన్ బ్రోంకోప్లాస్టీతో సంక్లిష్టమైన వాయుమార్గాన్ని పునర్వినియోగపరిచినట్లు తెలిపారు. విశ్వేశ్వరన్ న్యూఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక సఫ్దర్‌జంగ్ హాస్పిటల్ నుంచి డీఎం పల్మనాలజీ, క్రిటికల్ కేర్‌లో బంగారు పతకం సాధించానని, ఆధునిక ఇంటర్వెన్షనల్ పల్మనరీ ప్రక్రియల కోసం మలేషియాలో శిక్షణ తీసుకున్నట్లు తెలిపారు. సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ విభాగాన్ని ఆధునీకరించామని, ది స్టేట్ ఆఫ్ ఆర్ట్ బ్రోంకోస్కోపీ, థొరోకోస్కోపీ, ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, ఎయిర్ వేస్టెంటింగ్, ఊపిరితిత్తుల క్యాన్సర్లు, లంగ్స్ మార్పిడి సేవలను అందిస్తుందని తెలిపారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభం

హసన్‌పర్తి, మార్చి 15: మండలంలోని మడిపల్లి, అనంతసాగర్, జయగిరి, సీతంపేట, గంటూర్‌పల్లి, పెంబర్తి, ఎల్లాపూర్, అనంతసాగర్, పలివేల్పుల, పెగడపల్లి, నాగారంలో సుమారు రూ.కోటి నిధులతో చేపట్టే సీసీరోడ్లు, బోర్లు, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కల్యాణలక్ష్మి చెక్కులు, పదోతరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్‌లు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిళి నర్సింహారెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ సునీత, లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జోరిక పూల, చంటిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రైతు రాజు, సంపత్, రవి, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామాల్లో విద్యుత్ కోత

నడికూడ/శాయంపేట, మార్చి 15 : నడికూడ మండలంలోని నడికూడ, నర్సక్కపల్లి, రాయపర్తి, చౌటుపర్తి, ముస్త్యాలపల్లి గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం, శాయంపేట మండలంలోని గంగిరేణిగూడెం, ప్రగతిసింగారం, నేరేడుపల్లి, కాట్రపల్లి, రాజుపల్లి, సాధన్‌పల్లిలో సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈలు విశ్వప్రసాద్, రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, చర్లపల్లి, నార్లాపూర్, పులిగిల్ల, గ్రామాల్లో సాయంత్రం గంట పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పీటీఆర్ మరమ్మతులు చేస్తుండడంతో సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

శాయంపేట, మార్చి 15 : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆరెపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సుమన్(36) కూలి పని చేస్తుండేవాడు. తల్లిదండ్రుల నుంచి సక్రమించిన భూమిని తన అన్న ఎడ్ల అర్జున్‌కు రూ.2.50లక్షలకు అమ్ముకున్నాడు. అందులో రూ.లక్ష సుమన్‌కు ఇవ్వడంతో మద్యం తాగుతూ జల్సా చేస్తూ కుటుంబాన్ని పట్టించుకోలేదు. ఈ నెల 12న మిగతా రూ.1.50లక్షలను అర్జున్ తన మరదలు జ్యోతికి ఇచ్చాడు. దీంతో సుమన్ భార్య జ్యోతితో గొడవపడి మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. వెంటను అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దర్గా రైల్వే గేట్‌ను ఢీకొట్టిన డీసీఎం

కాజీపేట, మార్చి 15 : కాజీపేట దర్గా రైల్వే గేట్‌ను డీసీఎం వాహనం ఢీకొట్టిన ఘటన శుక్రవారం జరిగింది. ఆర్పీఎఫ్ పోలీసుల కథనం ప్రకారం.. భట్టుపల్లి నుంచి ఫాతిమానగర్‌కు వెళ్తున్న డీసీఎం దర్గా రైల్వే గేట్ ఢీకొట్టడంతో విరిగిపోయింది. ఈ ఘటనతో రైల్వే గేట్ లాక్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేస్తున్నట్లు చెప్పారు.

## నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక

పర్వతగిరి, మార్చి 15: మండల కేంద్రానికి చెందిన పుల్లూరి సువర్ణ నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. తెలంగాణ గురుకుల ఉపాధ్యాయురాలిగా (టీజీటీ), పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉపాధ్యాయురాలిగా (పీజీటీ) ఎంపికయారు. జూనియర్ లెక్చరర్ (జేఎల్) గురుకులంలో ఎంపికయ్యారు. డీఎస్సీ 2008లో ఎంపిక కాగా, కోర్టు కేసు వల్ల జాప్యం జరిగింది. కోర్టులో పరిష్కారం కావడం వల్ల ఉద్యోగం సాధించింది. భర్త పూజారి సురేశ్ ప్రోద్బలంతో సాధించినట్లు పేర్కొన్నారు. సువర్ణ ఎంఏ, బీఈడీ, బీఫార్మసీ పూర్తి చేశారు.

## వేయిస్తంభాల ఆలయ ఆదాయం రూ.14,63,316

హనుమకొండ చౌరస్తా, మార్చి 15 : వేయిస్తంభాల ఆలయంలో ఈ నెల 7 నుంచి 11 వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. కాగా, శుక్రవారం దేవాదాయ శాఖ పరిశీలకులు అనిల్‌కుమార్ పర్యవేక్షణలో ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, వెంకటేశ్వర సేవా సమితి మహిళా సభ్యులు, భక్తుల సమక్షంలో హుండీలను లెక్కించగా రూ.14,63,316 ఆదాయం సమకూరింది. గత సంవత్సరం కంటే లక్ష రూపాయల ఆదాయం ఎక్కువగా వచ్చింది. అలాగే కల్యాణ మండపం ప్రారంభించి వారం రోజులైన సందర్భంగా కేంద్ర పురావస్తు శాఖ జిల్లా అధికారి మడిపల్లి మల్లేశం ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదానం చేశారు. కార్మికులు, సిబ్బందికి నూతన వస్త్రాలు అందించారు.




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

## వినియోగదారుల హక్కుల రక్షణ అందరి బాధ్యత

ఖిలావరంగల్, మార్చి 15: వినియోగదారుల హక్కుల రక్షణ అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో శుక్రవారం వినియోగదారుల కోసం న్యాయమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు అనే అంశంపై సమావేశం నిర్వహించారు. అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ప్రవీణ్‌కుమార్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థరెడ్డి, డీసీఐసీ అధ్యక్షుడు సుదర్శన్, ఓరుగల్లు సీపీసీ అధ్యక్షుడు దామోదర్, జనరల్ సెక్రటరీ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## అవగాహన కల్పించాలి

హనుమకొండ, మార్చి 15 : హక్కులపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే ఇతివృత్తం తీసుకున్నామన్నారు. పెరుగుతున్న ఆహార కల్తీని నిరోధించాలన్నారు. కార్యక్రమంలో డీసీఎస్‌వో వసంతలక్ష్మి, సివిల్ సప్లయి కార్పొరేషన్ డీఎం మహేందర్, ఏఎస్‌వో నరసింహారావు, డీటీలు రోజారాణి, కృష్ణ, రమేశ్, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ హరిప్రసాద్, గ్రేటర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, వినియోగదారుల ఫోరం ప్రతినిధి రతన్‌సింగ్ ఠాకూర్, ఓరుగల్లు కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రతినిధి తేరాల యుగేంధర్ పాల్గొన్నారు.

## యూపీఎస్-సీఎస్‌ఏటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

ఖిలా వరంగల్, మార్చి 15: తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూపీఎస్సీ, సీఎస్ఏటీ పరీక్షల కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డీ సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. వంద మంది మైనారిటీలకు, 33.33శాతం మహిళకు, అన్ని కేటగిరీలోని దివ్యాంగులకు 5శాతం సీట్లు కేటాయించినట్లు వివరించారు. ఆసక్తి గల వారు ప్రవేశ పరీక్ష కోసం వచ్చే నెల 12లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్క్రీన్ టెస్ట్ వచ్చే నెల 28న ఉదయం జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 9963978386, 0870-29800533 సంప్రదించాలని సూచించారు.

## గీత కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

నర్సంపేట రూరల్, మార్చి 15: గీత కార్పొరేషన్‌ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణం సర్వాపురంలో జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 16కులాలకు కార్పొరేషన్లు, సొసైటీల ఏర్పాటుకు నిర్ణయించిందని, గీత కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకట్‌గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్‌గౌడ్, శీలం వీరన్న, మద్దెల సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు జూలూరి హరిప్రసాద్‌గౌడ్, నాతి శోభన్‌గౌడ్, సురేశ్, శ్రీనివాస్, సంతోష్ ఉన్నారు.

## చెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

దామెర, మార్చి 15 : మండలంలోని కోగిల్వాయి చంద్రగిరి చెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చంద్రగిరి గుట్టపై కొలువై ఉన్న స్వామి వారి ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. చెన్నకేశవస్వామి ఆలయం, శివాలయం, నీటి గుండాలను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, పోలెపాక శ్రీనివాస్, జంగిలి చందర్, జంగిలి వేణు, లావణ్య, గుండా సురేశ్, కార్యదర్శి సరళ, ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 299 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**K.Ravi Kumar & Others** ...Opponents
**NOTICE**
To
**O-2 KANKATI RAVI KUMAR, S/o. ODELU, H.No. 5-11-1239, Hanuman Nagar, Hanamkonda Dist: Hanamkonda.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 22 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**K.Phanisumanth & Others** ...Opponents
**NOTICE**
To
**O-3 AKUTHOTA SHIREESH, S/o. SUDHAKAR, H.No. 12-3-132,Yellamma Bazar, Warangal.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 301 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**R.Bhanu Shashank & Others** ...Opponents
**NOTICE**
To
**O-5 PULLURU RAMESH, S/o. RAMANAIAH, H.No. 6-2-101, F.No. G-4, Deepak Towers, Kakaji Colony, Hanamkoda, Warangal Urban.**
**O-6 PULLURU SUJATHA, W/o. RAMESH, H.No. 6-2-101, F.No. G-4, Deepak Towers, Kakaji Colony, Hanamkoda, Warangal Urban.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 23 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**S.Harika & Others** ...Opponents
**NOTICE**
To
**O-4 SIDDAMSHETTY VISHNU KUMAR, S/o. MUKTHESWAR RAO, H.No. 8-2-129,Old Beat Bazar, Warangal.**
**O-6 PULLURU SUJATHA, W/o. RAMESH, H.No. 6-2-101, F.No. G-4, Deepak Towers, Kakaji Colony, Hanamkoda.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 302 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**P.RAMMOHAN REDDY & Others** ...Opponents
**NOTICE**
To
**O-3 CHINTAPANDU VENKATESHWARLU, S/o. VEERASWAMY, H.No. 3-14-484/4, Durga Colony, Hanamkonda, Dist: Warangal.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 299 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**K.Ravi Kumar & Others** ...Opponents
**NOTICE**
To
**O-1 KORE RAVI KUMAR, S/o. CHANDRAMOULI, H.No. 17-2-415/1, Bheeranna Nagar, Kareemabad Dist: Warangal.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

# ప్రభుత్వ పాఠశాలలను మోడల్‌గా తీర్చిదిద్దుతా..

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

కాజీపేట, మార్చి 15 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను వచ్చే విద్యా సంవత్సరంలోపు మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. 48వ డివిజన్‌లోని దర్గా కాజీపేట చౌరస్తాలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గంలోని పది ప్రభుత్వ పాఠశాలలను మొదటి దశలో 1.66 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. దర్గా కాజీపేటలో దాదాపు రూ.78 లక్షలతో పాఠశాల అభివృద్ధి, సీసీ రోడ్డు, డ్రైనేజీల పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ షార్తాజ్ బేగం, మాజీ కార్పొరేటర్ అబూబక్కర్ పాల్గొన్నారు.

**ప్రజల సంక్షేమం కోసమే..**

నయీంనగర్ : ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాయిని అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో రూ.3.60కోట్ల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్లు విజయ్ కుమార్, భావ్‌సింగ్, కార్పొరేటర్లు వెంకటేశ్వర్లు, రవీందర్, రాజయ్య, మానస, రాంప్రసాద్ పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాయిని

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి..**

న్యూశాయంపేట : ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే నాయిని అన్నారు. 49వ డివిజన్‌లోని ప్రగతినగర్ కాలనీ, నాగేంద్రనగర్‌లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రగతినగర్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. స్థానికులకు త్వరలోనే ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, కార్పొరేటర్ మానస, నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, రాజమల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ నాగరాజు, కట్ట రఘుపాల్‌రెడ్డి, వంగాల తిరుపతిరెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, బోనాల సత్యం, సయ్యద్, అరుణ పాల్గొన్నారు.